# శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం

- **పోలీస్ స్టేషన్ భవనం ప్రారంభంలో మంత్రి సీతక్క**

**మంగపేట, జులై7 (నినాదం న్యూస్) :** శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ) అన్నా రు. తెలంగాణా పోలీస్ హౌజింగ్ కార్పోరేషన్ నిధు ల నుండి ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో నిర్మించిన మోడల్ పోలీస్ స్టేషన్ భవ నాన్ని మంత్రి సీతక్క సోమవారం ప్రారంభించారు. నూతన భవనంలోని పలు విభాగాలకు చెందిన రూములలో మంత్రి సీతక్క, జిల్లా ఎస్పీ శబరీష్ పూజలు నిర్వహించారు. మోడల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని



ప్రారంభించడానికి విచ్చేసిన మంత్రి సీతక్క స్థానిక పోలీసులు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. నూతన భవనం ప్రారంభోత్సవంను పురస్కరించుకుని మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్. సూరిని మంత్రి సీతక్క శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మంత్రి సీతక్క మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరీష్, ములుగు అడిషనల్ ఎస్పీ ( ఏ ఆర్ ) సదానందం, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్సై టీవీఆర్.సూరి, మంగపేట సెకండ్ ఎస్సై సురేష్, ట్రైనీ ఎస్సై శ్రీకాంత్, సివిల్, సీఆర్పీఎఫ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి




**నర్సంపేట, జులై 7(నినాదం):** నెక్కొండ మండలం వెంకటాపురం గ్రామంలో బాల వికాస సహకారంతో వాటర్ ప్లాంట్ ను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,నర్సంపేట కోర్ట్ ఏజీపి అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు,చల్ల శ్రీపాల్ రెడ్డి కెవి సుబ్బారెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను,ఆవుల శ్రీనివాస్,పార్టీ నాయకులు వంగాల బాబు, రెడ్లవాడ సొసైటీ వైస్ చైర్మన్ రోజనాల సంపత్, అనిల్,సత్యం, సుంకరివాసు, హట్య,సురేష్,కొండపల్లి వెంకన్న, మల్లం భాస్కర్, అఖిల్ పాల్గొన్నారు.

## ఆర్టీజన్లో ఆత్మగౌరవం నిలపండి

- **సూర్యాపేట జిల్లా కన్వీనర్ కొండ నకులుడు పిలుపు**
- **టీవీ ఏసి జేఏసీ నిరవధిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ**



**కోదాడ,జులై7 (నినాదం న్యూస్):** జులై 14 నుంచి చేపట్టే ఆర్టిజన్ల సమ్మెను విజయవంతం చేయాలని టీవీ ఏసి జేఏసీ జిల్లా కన్వీనర్ కొండ నకులుడు పిలుపునిచ్చారు. నిరవధిక సమ్మె గోడ పత్రికను టీవీ ఏసి జెఏసి సూర్యాపేట జిల్లా కోదాడలో ఆవిష్కరించి మాట్లాడారు. యూనియన్ల కు సంబంధం లేకుండా ప్రతి ఒక్క ఆర్టిజన్ కార్మికుడు యూనియన్ల కు అతీతంగా జులై 14 వ తేదీ నుంచి సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అలాగే ఒకే సంస్థలో రెండు రూల్స్ తీసుకురావడం అన్యాయమని విమర్శించారు. స్టాండింగ్ ఆర్డర్స్ ను రద్దుచేసి ఏపీ ఎస్ ఈబీ రూల్స్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కన్వర్షన్ అనేది ఉద్యోగ భద్రత, ఆత్మ గౌరవనికి సంబంధించిన అత్యంత కీలకమైన డిమాండ్ అని పేర్కొంటూ జులై 14 తేదీ నుండి విధులను బహిష్కరించి ముక్తకంఠంతో సమ్మెలో పాల్గొంటామని హెచ్చరించారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టిజన్ అనే ఒక ముద్దు పేరు పెట్టి కార్మికులను నట్టేట ముంచారని వాపోయారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేస్తానని పాదయాత్ర సమయంలో హామీ ఇచ్చారని ఇంతవరకు అతిగతి లేదని విమర్శించారు. ఆర్టిజన్ కార్మికుల కు న్యాయం చేసి మా ఇంటిలో దీపం వెలిగిస్తారని లేనిపక్షంలో నిరవధిక సమ్మె ఎంత వరకైనా సిద్ధమే అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం హుజూర్నగర్ డివిజన్ కన్వీనర్ పబ్బు మల్లయ్య వైస్ చైర్మన్ విడతల శ్రీనివాస రావు ఉపాధ్యక్షులు సిహెచ్ రామచంద్రు మునగాల సెక్షన్ లీడర్ బత్తిని రామారావు నడిగూడెం సెక్షన్ లీడర్ సాయి చందు సైదిరెడ్డి లక్ష్మీ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- **జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పోలీసు అధికారులు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల సమస్యలతో వచ్చిన 18 మంది బాదితుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించాలని, ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా, పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలనీ ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## రాష్ట్ర రహదారిపై బొల్లార్డ్స్ ఏర్పాటు



**చింతపల్లి, జులై7 (నినాదం న్యూస్) :** రాష్ట్ర రహదారిపై వాహనాల వేగాన్ని నియంత్రించడంతో పాటు, రోడ్డు ప్రమాదాలను నివారించడం కోసం బొల్లార్డ్స్ ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్సై ఎం. రామ్మూర్తి తెలిపారు. మండలంలోని నసర్లపల్లి గేటు సమీపంలో రాష్ట్ర రహదారిపై ఈ బొల్లార్డ్స్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వాహనదారులు మూల మలుపుల వద్ద వేగాన్ని తగ్గించాలని ఆయన సూచించారు.

## ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ఠ చర్యలు

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో రెవెన్యూ, టిఎస్ఎండిసి, ఇరిగేషన్, పోలీస్, రవాణా, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, భూగర్భ జల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఉచిత ఇసుక రవాణాలో అక్రమాలకు తావు లేకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని ఇసుక రీచ్ లను గుర్తించి జియో ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న లబ్ధిదారులకు ఇసుకను అందించేందుకు రవాణా జరిగే కిలోమీటర్ల దూరాన్ని బట్టి రవాణా ఛార్జీలను నిర్ణయించాలని తెలిపారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఇసుక రీచ్ ల అనుమతుల కోసం నివేదికలు అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం మన ఇసుక వాహనం మొబైల్ యాప్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను అధికారులతో కలిసి పరిశీలించి మన ఇసుక వాహనం అనే మొబైల్ యాప్ తీసుకురావడం వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, టిఎస్ఎంఐడిసి, ఇరిగేషన్ పోలీస్, రవాణా, పంచాయతీరాజ్, భూగర్భ జల శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి వర్కాల రైతుల వినతి

**చింతపల్లి, జులై7 (నినాదం న్యూస్) :** మండలంలోని వర్కాల గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబరు 173 లో సేద్యం చేస్తూ జీవిస్తున్న వర్గాల గ్రామ రైతులు తమ భూములను ప్రభుత్వం తీసుకోరాదని కోరుతూ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి, సంబధిత 173 సర్వేనెంబర్ భూమి వివరాలను వెంటనే తనకు తెలియజేయాలని కలెక్టర్ ను ఆయన ఆదేశించినట్లు రైతులు తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ కు ఆ గ్లామర్ రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## నవోదయ ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):** నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఆయన అడ్మిషన్ల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేయు విద్యార్థులు https://navodaya.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన సూచించారు. అయితే దరఖాస్తు చేయు విద్యార్థులు జిల్లా స్థానిక నివాసితులై ఉండాలని, 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ఉండాలని, 2014 మే 1 నుండి 2016 జులై 31 మధ్య జన్మించిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3వ, 4వ తరగతులు పూర్తిచేసి ఉండాలని, అన్ని పాఠశాలలకు సమాచారం అందించి విద్యార్థులు దరఖాస్తు చేయు విధముగా అవగాహన కల్పించాలని డీఈఓ కు సూచించారు. డిసెంబర్ 13న పరిక్ష నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఉత్తమ విద్యా బోధన కలిగిన నవోదయ విద్యాలయాల్లో



ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి సమాచారం కొరకు 9110782213, 7993263431 హెల్ప్ లైన్ నంబర్ల కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జవహర్ నవోదయ కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణిమ, .డీఈఓ రాజేందర్, నవోదయ కళాశాల మాథ్స్ ఉపాధ్యాయులు సురేష్, లిబ్రేరియన్ లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



**మహాదేవపూర్. జులై 8,( నినాదం న్యూస్) :** మహాదేవపూర్ మండలంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్బవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు, సోమవారం మహాదేవపూర్ లో ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా ఇన్చార్జి రుద్రారపు రామచందర్ పాల్గొని కేక్ కట్ చేసి పంపిణిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ సాధించి సామాజిక ఉద్యమాలు ద్వారా సకల జనులకు మేలు చేశారని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం వికలాంగులు వితంతువులు గుండె జబ్బు పిల్లల కోసం సమాజానికి సేవ చేయడం సమాజం అండగా ఉండడం ద్వారా వర్గీకరణ సాధించామని ఆయన పేర్కొన్నారు. అనంతరం దండోరా ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి శాలువాలతో సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చేర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు కటకం అశోక్. మైనార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అశ్రర్ ఖురేషి, మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, టిఆర్ఎస్ నాయకులు ఆన్కారి ప్రకాష్ టిఆర్ఎస్ యూత్ నాయకులు కూర తోట రాకేష్ ముదిరాజ్ సంగం మండల అధ్యక్షులు గడ్డం స్వామి రజక సంఘం నాయకులు చెన్నూరు వెంకటయ్య మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆమీన్ నేతకాని నాయకులు ప్రేమానందం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామారావు, వామన్ రావు,మండల ఆర్ ఎం పి నాయకులు అబీబ్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## మందకృష్ణ మాదిగ ఘనంగా జన్మదిన వేడుకలు

**మల్హర్ జులై 07 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, దళితుల హక్కుల కోసం పోరాడుతున్న నేత మాదిగల మహాత్ముడు మాదిగల ఆరాధ్య దైవం అభినవ అంబేద్కర్ గౌరవ శ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 61వ జన్మదిన వేడుకలు కూడా ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో గ్రామ పెద్దలను గౌరవిస్తూ సన్మాన కార్యక్రమం కూడా నిర్వహించబడింది. ఈ సభను ఎమ్మార్పీఎస్ మల్హార్ మండల అధ్యక్షుడు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో. నిర్వహించారు.ఈ వేడుకలో మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్, ఎం ఎస్ ఎఫ్ మండల అధ్యక్షుడు ఇందారపు సిద్ధు మాదిగ, నాయకులు తాండ్ర మల్లేష్, కేసారపు చంద్రయ్య, గ్రామ పెద్దలు మోహన్ రావు, అశోక్ రావు, ముడతనపల్లి ప్రభాకర్, మల్లికార్జున్, ఇందారపు ప్రభాకర్, కొమురయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు



ఖమ్మంపల్లి సందీప్, జంగం పోచయ్య, తుంగపల్లి తుకారం, బూడిద రాజసమయ్య, బూడిద సతీష్, నారమల్ల నవీన్, శ్రీను, చరణ్, పవన్, హేమంత్, అభి, అరుణ్, రోజన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా మాదిగ వర్గాభివృద్ధి, సామాజిక న్యాయం సాధనపై నాయకులు ప్రసంగించారు. ఎమ్మార్పీ ఎస్ ఉద్యమం ఉద్దేశాలు ప్రజల్లోకి చొప్పించేందుకు గ్రామ స్థాయిలో ఈ వేడుకలు ప్రేరణగా నిలిచాయి.

## కాళేశ్వరం నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా నిర్లక్ష్యం చేస్తుండ్లు

- **కన్నెపల్లి మోటార్లతో వరద ప్రవాహాన్నిఎత్తిపోయచ్చు**
- **ఈ ప్రాంత రైతుల గోసను పట్టించుకోని మంథని ఎమ్మెల్యే**
- **సర్కారు స్పందించకపోతే పోరాటం తప్పదు**
- **మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మహాదేవపూర్, జులై7 (నినాదం న్యూస్):** వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రస్తుతం మహారాష్ట్ర నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని కాళేశ్వరం కన్నెపల్లి మోటార్ల ద్వారా ఎత్తిపోసే అవకాశమున్న రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం చేసి, రైతులను మోసం చేస్తుందని, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టు కన్నెపల్లి పంపుహౌజ్ ను ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. మేడిగడ్డ బ్యారేజ్ గేట్లు వేసి నీటి నిల్వ చేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటినీ ఎత్తిపోసే అవకాశముందని అన్నారు. జులై 7 వచ్చిన వర్షాలు లేకపోవడంతో గోదావరి పరిహాక ప్రాంతాల్లో చెరువులు, కుంటలు, కాలువలు నీరు లేక ఎండిపోయి రైతులు వరి నారూ మడులు అలికే పరిస్థితులు కనబడడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ను రేవంత్ సర్కార్ తో కలిసి స్థానిక శాసనసభ్యుడు మంత్రి శ్రీధర్ బాబు నిర్లక్ష్యం చేశారన్నారని అన్నారం, సుందిళ్ళ బ్యారేజ్లను నీరు లేక ఎండిపోతున్న దృశ్యం



కనబడుతుందన్నారు. భూగర్భ జలాలు వట్టిపోయాయని, మత్స్య సంపాదకు ఆటంకాలు ఏర్పడ్డాయన్నారు. హరీష్ రావు చెప్పినట్టు గోదావరిలో ప్రస్తుతం ఉన్న నీటిని కన్నె పెల్లి మోటార్ల ద్వారా వాడుకోవచ్చని ,వాటిని వినియోగిస్తే తెలంగాణ లోని సుమారు 15 జిల్లాలకు నీరు అందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ స్పందించి మోటర్లు ఆన్ చేసి నడిపించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం తప్పదన్నారు. ఆయన వెంట కాళేశ్వరం బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మోహన్ రెడ్డి ఉన్నారు.

## విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- **వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**


**వనపర్తి ప్రతినిధి, జులై 7(నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం గోపాల్ పేట మండలం బుద్ధారం గండి వద్ద గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో రూ. 13.50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు ఆటపాటలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని, ఈ క్రమంలోనే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచి విద్యార్థుల ఇబ్బందులను తొలగించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మునుపెన్నడూ లేని విధంగా నేడు విద్యా సంవత్సరం ప్రారంభ దశలోనే పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, పంపిణీ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు అనేక అంశాలను నేర్చుకోవచ్చునని, ఉన్నత చదువుపై దృష్టి సారించి



కన్న తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీ ఈడబ్ల్యుఐడీసీ ఈఈ రామచంద్రం, డీఇ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఏసీబీ అదుపులో అవినీతి అధికారి

- **సివిల్ సప్లై డిటి జావీద్ అరెస్ట్**



**నల్గొండ ప్రతినిధి జూన్7 ( నినాదం న్యూస్) :** అవినీతిని రోధక శాఖ అధికారులు ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్న ఉన్నారు. సోమవా రం నల్లగొండలో పౌరసరఫరా ల శాఖ డిప్యూటీ తహసిల్దార్ జావీ ద్ ను అదు పులోకి తీసుకొని ఏసీబీ కోర్టు లో ప్రవేశపెట్టారు. వివరాల్లోకి వెళ్తే నల్లగొండ జిల్లాలో అందులోనూ గతంలో మిర్యాలగూడ డివిజ న్ పరిధిలో అక్రమంగా రేషన్ బియ్యం రవాణా చేస్తోన్న టాటా ఏసీ , ట్రాలీలను పోలీసు లు వల పన్ని మరీ పట్టుకున్నారు. సదరు రవాణా ట్రాలీ అధికారు లు సీజ్ చేసి 6(ఏ) కేసులు నమో దు చేశారు. ఈ క్రమంలోనే జిల్లాలోని మిర్యా ల గూడ సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ జావీద్ ను ఎసిబి అధికారులు అరెస్టు చేశారు. అయితే సివిల్ సప్లై శాఖ సీజ్ చేసిన వాహనాలను వి డుదల చేసేందుకు జిల్లా పౌర సర ఫరాల శాఖ అధికారులతో కుమ్మక్కై బాధితుడు నుండి రూ.70 వేలు డి మాండ్ చేశాడు డిప్యూటీ తహసిల్దార్ జావీద్. అటు ఏసీబీకి, ఇటు జిల్లా పౌర సర ఫరాల శాఖ అధికారులకు చిక్కకుండా పరారీలో ఉండి తప్పించు కొ ని తిరుగుతున్నాడు. దీంతో జి ల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇటీవల స స్పెన్షన్ చేయడంతో డిప్యూటీ తాసి ల్దార్ జావీద్ పరారీలో ఉన్నాడు. ఎట్టకేలకు సొంత శాఖ అధికారు లపై ఏసీబీ అధికారులు ఒత్తిడి తీసుకొచ్చి జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలానికి రమ్మించి ఏసీబీ అధి కారులకు అప్పగించారు. దీంతో కే సు నమోదు చేసి అరెస్ట్ చేసిన ఏ సీబీ అధికారులు ఆ మేరకు డిప్యూ టీ తహసిల్దార్ జావీద్ నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్న అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగి తే చట్ట ప్రకారం చర్యలి తెలంగాణ ఏసీబీ నల్గొండ రేంజ్‌లోని పరిధి లోని మిర్యాలగూడ సివిల్ సప్లయ్ లో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న నిం దితుడు డిప్యూటీ తహశీల్దార్ షేక్ జావీద్‌పై సోమవారం అవినీతి నిరో ధక చట్టంలోని Cr. No. 07/RCO- ACB-NLG/2025, U/s 7(a) కిం ద ఫిర్యాదుదారుడి నుండి మొదట రూ.లక్ష లంచం డిమాండ్ చేసినం దుకు కేసు నమోదు చేయడం జరి గిందని ఏసీబీ అధికారులు తెలి పా రు. ఫిర్యాదుదారుడి అభ్యర్థన మేర కు అధికారిక అనుకూలంగా వ్యవహరించినందుకు జాయింట్ క లెక్టర్ కోర్టు నుండి వాహన విడుదల ఉత్త ర్వులు పొందడానికి మూడు స్వాధీ నం చేసుకున్న వాహనాల పంచనా మా నివేదికను నిర్వహించడానికి లంచం కింద లక్ష నుంచి రూ. 70వే లు తగ్గించింది. ఇది చట్టం ప్ర కారం శిక్షార్హమైన నేరమని అన్నా రు. ఈ మేరకు ఏవో ని అరెస్టు చేసి మొ దటి అదనపు జడ్జి ముందు హాజరు పరుస్తుమని చెప్పారు. హై దరాబా ద్ నాంపల్లిలోని ఎస్పిఈ, ఏసీబీ కే సుల ప్రత్యేక న్యాయమూర్తి కోర్టు లో హాజరు పరుస్తామని వెల్లడించా రు. ఎవరైనా లంచం అడిగితే టోల్ ఫ్రీ నంబర్ కాల్ ఫోన్ నంబర్ 1064 కు సమాచారం అందించాలని కో రారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంలో చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ప్రజ లు ఏసీబీ యొక్క టోల్ ఫ్రీ నంబర్ ను, అంటే 1064ను సంప్రదించాల ని అభ్యర్థించారు. ఏసీబీ తెలంగా ణను సోషల్ మీడియా ప్లాట్‌ఫా రమ్‌ల ద్వారా కూడా సంప్రదించ వచ్చని, (9440446 106), ట్విట్టర్ లో గతంలో ట్విట్టర్ ( ఫిర్యాదు దారు/ బాధితుడి పేరు వివరాలు గోప్యంగా ఉంచబడ తా యని స్పష్టం చేశారు.

## ఎస్సై సూరిని సన్మానించిన మంత్రి సీతక్క

**మంగపేట, జులై7 ( నినాదం న్యూస్) :** మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్.సూరిని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ) సోమవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణా పోలీస్ హౌజింగ్ కార్పోరేషన్ నిధుల నుండి ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో నిర్మించిన మోడల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని మంత్రి సీతక్క సోమవారం ప్రారంభించారు. నూతన భవనం ప్రారంభోత్సవంను పురస్కరించుకుని మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్.సూరికి మంత్రి సీతక్క శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరీష్, ములుగు అడిషనల్ ఎస్పీ ( ఏ ఆర్ ) సదానందం, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్సై టీవీఆర్.సూరి, మంగపేట సెకండ్ ఎస్సై సురేష్, ట్రైనీ ఎస్సై శ్రీకాంత్, సివిల్, సీఆర్పీఎఫ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

